# డాక్టర్ కల్పనకు పరిశోధకురాలి అవార్డు

విల్లివాక్కం న్యూస్: శ్రీ రామచంద్ర ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ డీన్ డాక్టర్ కల్పనా బాలకృష్ణన్ అంతర్జాతీయ ప్రైవేటు సంస్థ క్లారివేట్ నుంచి మహిళా పరిశోధకురాలు అవార్డును అందుకున్నారు. ఈ ఏడాది దేశంలోని ఎనిమిది మంది పరిశోధకులకు, పన్నెండు సంస్థలకు ఈ అవార్డులు అందజేశారు. వెబ్ ఆఫ్ సైన్స్ సైటేషన్ ఇండెక్స్ అండ్ ఇన్సైట్స్ అనే పరిశోధనాత్మక నైపుణ్యాలకు ఈ అవార్డును అందజేస్తున్నారు. ఈ గుర్తింపు శ్రీరామచంద్ర విద్యా సంస్థకే కాకుండా అనేక మంది పరిశోధకులకు ప్రోత్సహిస్తోందని డాక్టర్ కల్పన వెల్లడించారు.